

అరాచక పాలనలో ఇమడలేకనే రాజీనామా : సిఆర్‌సి

కడప అర్బన్ : అరాచక పాలనలో భాగస్వామ్యం కాకూడదనే రాజీనామా చేశానని ఎంఎల్‌సి సి.రామచంద్రయ్య అన్నారు. ఆదివారం కో-ఆపరేటివ్ కాలనీలో తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సిగా ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉన్నా రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజాజీవితంలో రాజీపడకుండా బతుకుతున్నానని చెప్పారు. ఇప్పటి వరకు రాజకీయ విలువలు కాపాడుకుంటూవచ్చానని తెలిపారు. కొంత కాలం నుంచి మీడియాకు దూరంగా ఉన్నానన్నారు. తప్పిదాలను సిఎం జగన్‌కు చెప్పడానికి అవకాశం రాలేదని తెలిపారు. రాష్ట్రంలో ఏమి జరుగుతుందో జగన్ చూసుకోవాలన్నారు. వైసిపిలో రాజకీయంగా ప్రజాస్వామ్యం కనిపించలేదని పేర్కొన్నారు. ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేస్తానన్నారు. రూ.100 కోట్ల ప్రజా ధనం కోర్టులో కేసులకు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రూ.12లక్షల కోట్లు అప్పులు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రానికి అదాయం వచ్చే వ్యవస్థ దెబ్బతినిందని చెప్పారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్వాడీలు

'ఎస్మా' ప్రతులు దహనం

బోనాలతో నిరసన
27వ రోజుకు కొనసాగిన సమ్మె
పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. ఎస్మా ప్రయోగ జిఒ ప్రతులను దహనం చేశారు. అంకాలమ్మకు బోనాలు సమర్పించి నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.



మైదుకూరు : బోనాలతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

మైదుకూరు : తమ పరిష్కరించాలని 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సిడిపిఒ ప్రాజెక్టు కార్యాలయం నుంచి అంకాలమ్మ గుడి వరకు బోనాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం అంకాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అంకాలమ్మ తల్లి జగనన్న మనసు కరిగించి అంగన్వాడీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి జి. శివకుమార్, సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, ఎఐటియుసి నాయకులు శివరాం, శ్రీరాములు, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు నాయకురాలు ధనలక్ష్మి, భారతి, రిజ్వాన, లక్ష్మీదేవి, రామ తులసి, శ్యామల, అంజనాదేవి, సాయి లక్ష్మి పాల్గొన్నారు. **చాపాడు :** అంగన్వాడీ కార్యకర్తలు ఆదివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల మండల నాయకురాలు సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ లు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్మా చట్టం పత్రులను కాల్చి అంగన్వాడీలు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాస్, సిఐటియు నాయకులు దాసరి విజయ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బాధ్యులు వినయ్ కుమార్ , అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, జ్యోతి, నరసమ్మ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఎస్మా చట్ట జీవో 2 కాపీలను రద్దు చేయాలని ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, అంగ న్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, విజయ, శివమ్మ, గురుదేవి, అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంగన్వాడీలకు నిరసనకు మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ మద్దతు తెలిపారు. **అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ఎత్తివేయాలి : 'వరద'..** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు 27 రోజులుగా తమ సమస్యలను ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని, పైగా అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దారుణమని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అన్నారు. నాడు జగన్ చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను, నేడు అంగన్వాడీలు అడుగుతున్నారని హామీలను నెరవేర్చకపోగా వారిపై ఉక్కు పాదం మోపిన ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించటాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు, మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. **కడప అర్బన్ :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట చేట్టిన దీక్షలను సిఐటియు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్మా చట్టం అంగన్‌వాడీలకు వర్తించదని పేర్కొన్నారు. నియంతృత్వాన్ని ప్రేరేపించే చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో సిఐటియు జిల్లా,నగర ప్రధాన కార్యదర్శులు మనోహర్, వెంకటసుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గోపినాథ్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** ఎస్మా జీవో 2ను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. జీవో కాపీలను అంగన్వాడీలు తగలబెట్టారు. కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి కుర్రా.చెన్నయ్య, మండల కార్యదర్శి ఈశ్వరావు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, యుటిఎఫ్ నాయకులు రమణారెడ్డి, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోద, దస్తగిరిమ్మ, అంజనమ్మ ,వాణి, శ్రీదేవి పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక బద్వేలు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సిడిపిఒ) కార్యాలయం వద్ద ఆదివారం అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో 27వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎస్మా చట్టం జీవో 2 ను రద్దు చేయాలని జీవో పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, సిఐటియు కో కన్వీనర్ కొండయ్య ,నాయకులు రాజగోపాల్ , శివ, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు సురేంద్ర, గురయ్య, ఐద్వా నాగమ్మ, ప్రజానాట్యమండలి, నరసయ్య, గౌరవాధ్యక్షులు సుభాషిని, నాయకురాలు జయప్రద, అరుణమ్మ, రాధమ్మ, సత్యవతి, విజయమ్మ, కళావతి, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి, ప్రవీణ పాల్గొన్నారు.

'ఎస్మా' ప్రయోగం అప్రజాస్వామికం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన, చట్టబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి శాంతియుతంగా పోరాడుతున్న అంగన్వాడీలపై జీవో నంబర్ 2 ఎస్మా చట్టం ప్రయోగించడం అప్రజాస్వామిక చర్య అని అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ 27 రోజులుగా శాంతియుతంగా పోరాటం నిర్వహిస్తున్న అంగన్వాడీలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్రజాస్వామికంగా తీసుకువచ్చిన ఎస్మా చట్టం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఉద్యోగుల, కార్మికుల పోరాటాలపై ఎస్మాను ప్రయోగించిన ముఖ్యమంత్రులందరూ అధికారాన్ని కోల్పోయారని, జగన్ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధపడాలని హెచ్చరించారు. ఏ ఒక్క అంగన్వాడీ కూడా ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అంగన్వాడీ ఉద్యమానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 6 నెలలు సమ్మెలను నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం ఇచ్చిన అదేశాలపట్ల ప్రభుత్వానికి ప్రస్తుతం అధికారం రెండునెలలే ఉండగా 6 నెలల ఆదేశాలను ఎలా ఇచ్చారని ఎద్దేవ చేశారు. సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్.ఎ. సత్తార్, జనసేన నాయకులు సుంకర శ్రీనివాసులు, టిడిపి నాయకులు జి.లక్ష్మిరెడ్డి, బి. హరి ప్రసాద్, బిఎస్‌పి నాయకులు గురప్ప, లోక్ సత్తా నాయకులు కష్ణ, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు బసిరున్నిసా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె.సి.బాదుల్లా, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు. **జిఒ ప్రతులు దహనం..** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు తీసుకు వచ్చిన ఎస్మా చట్టం జిఒ నంబరు 2 ప్రతులను వివిధ పార్టీల, ట్రేడ్ యూనియన్ నాయకులు దహనం చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట ప్రతులను కాల్చివేశారు. ప్రభుత్వ తీరును ఖండించారు. అంగన్‌వాడీలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలి

పోరుమామిళ్ల : జీవితకాలం పాటు ప్రజలకు, ప్రభుత్వానికి సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలకు భద్రత కల్పించేలా, ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందేనని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎండి.ఇలియాస్ బాషా డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్‌టియు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎస్‌టియు భవన్ ప్రథమ వార్షికోత్సవంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ పాలకులు పెడచెవిన పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి శరాఘాతంలా మారిన విలీనప్రక్రియను ఉపసంహరించుకోకపోతే ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమై,పేద ప్రజల పిల్లలు విద్యకు దూరంకాక తప్పదన్నారు. సమావేశంలో నవోదయ మోడల్ టెస్టు నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు బాలరాజు, చంద్రశేఖర్, సుబ్ర మణ్యం, రామక్రిష్ణారెడ్డి, చంద్ర హాసరెడ్డి, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లు దారుణం : డివైఎఫ్ఐ

బద్వేలు : జిల్లా వ్యాప్తంగా బిఇడి ప్రయివేట్ కళాశాల యాజమాన్యాలు కౌన్సెలింగ్ పూర్తి కాకముందే ఇష్టాసారంగా మేనేజ్మెంట్ సీట్లు భర్తీ చేశారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలలో యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో కొనసాగుతున్న అడ్మిషన్ ప్రక్రియ పూర్తికాకముందే మేనేజ్మెంట్ సీట్లు భర్తీ చేశారని, అది కూడా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలైన ఒడిశా, పశ్చిమబెంగాల్, బీహార్‌కు చెందిన విద్యార్థులను చేర్చుకున్నారని పేర్కొన్నారు. పైగా ఒక్కొక్క సీటుకు రూ. 70 వేల నుంచి రూ. 90 వేల వరకు ఉన్నత విద్యా మండలి నిబంధనలకు విరుద్ధంగా భర్తీ చేశారని పేర్కొన్నారు. ఇన్ని తెలిసినా వైవీయూ విసి నిమ్మకు మీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రయివేట్ బిఇడి కళాశాలలపై విచారించి చర్యలు తీసుకోవాలన్నారు.

4వ రోజూ ఎన్ఎస్ఎస్ క్యాంప్

కడప అర్బన్ : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంప్ ఆదివారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. రవీంద్రనగర్‌లో 'అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువత' అనే అంశంపై సర్వే నిర్వహించారు. వైవీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు సర్వే తీరును పరిశీలించారు.

మౌలిక వసతులకు పెద్దపీట

- రూ.7.50 కోట్లతో భవనాల మెయింటెనెన్స్
- ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకశ్రద్ధ
- సమగ్రశిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎ.ప్రభాకర్‌రెడ్డి వెల్లడి



ముఖాముఖి..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశాం. మొదటి, రెండు, మూడు విడతల నాడు - నేడు పథకం కింద పాఠశాలలను ఎంపిక చేయడమైంది. మొదటి, రెండు విడతల కింద ఎంపికైన పాఠశాలల్లో తొమ్మిది నుంచి 11 రకాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా పాఠశాలల రూపురేఖలను మార్చేయగలిగాం. మూడవ విడత 1380 పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలల ఆధునీకరించడంపై దృష్టి సారించాం. మొదటి విడత కింద పూర్తి చేసిన భవన నిర్మాణాలు, మూడవ విడత కింద ఎంపిక చేయనున్న పాఠ శాలల్లో మౌలిక వసతుల నిర్వహణకు సంబంధించి రూ.7.50 కోట్ల తో కూడిన ప్రతిపాదనల్ని పంపించడమైంది. జిల్లాలోని సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలను శ్రద్ధగా ఆలకించి, రాష్ట్ర ప్రాజెక్టు ఉన్నతాధి కారి దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడు పరిష్కరించే ప్రయత్నం చేశామని పేర్కొంటున్న సమగ్రశిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎ.ప్రభాకర్‌రెడ్డితో ప్రజాశక్తి ముఖాముఖి...

నాడు-నేడు పథకం తీరుతెన్నుల గురించి తెలపండి?

జిల్లాలో 2,250 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో రూ.225 కోట్లతో మొదటి విడత కింద 748 ప్రభుత్వ పాఠశాలను ఆధునీకరించడమైంది. తొమ్మిది రకాల మౌలిక వసతులను కల్పించాం. రెండవ దశలో 1,006 ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలకు రూ.325 కోట్లతో 11 రకాల మౌలిక వసతులతో కూడిన పనులు చేపట్టడమైంది. మిగిలిన ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడమైంది.

మూడవ విడత మౌలిక వసతుల కల్పనపై మీరేమంటారు?

స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్స్‌ను మౌలిక వసతుల కల్పనకు కేటాయించాం. రూ.7.50 కోట్లతో మొదటి విడత పూర్తి చేసిన భవన నిర్మాణాలు,, మూడవ విడతలో ఎంపిక కానున్న 1,380 స్కూళ్లలో మౌలిక వసతుల నిర్వహణకు కేటాయించాల్సి ఉంది. ఈనిధులతో ఆయా పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, ఎలక్ట్రి ఫికేషన్, మరమ్మతులు చేపట్టడానికి ఉద్దేశించిన తగు చర్యలు తీసుకున్నాం. ఇందులో పాఠశాలల కేటగిరీ, విద్యార్థుల సంఖ్య ఆధా రంగా రూ.20 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు కేటాయించడమైంది.

కెజిబివి ఫలితాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

2023-24 అకడమిక్ ఇయర్‌కు సంబంధించి జిల్లాలోని 17 కెజిబివిల్లో 614 మంది టెన్త్ విద్యార్థులు, 490 మంది ఇంటర్ ఫస్టియర్, 402 సెకెండ్ ఇయర్ పరీక్షలకు హాజరు కానున్నారు. వీరి ఉత్తీర్ణత కోసం పంచతంత్ర పేరుతో వంద రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఇందులో వెనుక బడిన విద్యార్థుల కోసం ప్రత్యేక మైన తరగతులను, పకడందీగా పరీక్షలను నిర్వహిస్తున్నాం. ఈమే రకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.

ఎస్ఎస్ఎలో సమ్మె ప్రభావం ఎలా ఉంది?

లేదు. జిల్లాలోని ఎస్ఎస్ఎ, ఎంఆర్‌సి, కెజిబివి సిబ్బంది 1,000 మందికిపైగా విధులు నిర్వహిస్తున్నారు. వారికి సకాలంలో ఎప్పటికప్పుడు జీతాలు విడుదల చేస్తున్నాం. ఈడిసెంబర్‌లో 31 తేదీ నాటికి వేతనాలు అందజేశాం. ఎస్ఎస్ఎ ఉద్యోగుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వారి ప్రతిపాదనల్ని రాష్ట్రప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

విద్యాకానుక కిట్ల గురించి తెలపండి?

జిల్లాకు 1,58, 140 కిట్లు మంజూరు చేశాం. 2023-24 అకడమిక్ సంవత్సరంలో 1,49,520 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేయడమైంది. ఇందులో విద్యార్థులందరికి పంపిణీ చేయగా 8,620 కిట్లు మిగిలిపోయాయి. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన జగనన్న కిట్లను విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో ఉన్నాం.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

జిల్లాలో 36 భవిత కేంద్రాలున్నాయి. ఆయా మండల కేంద్రాల్లోని భవితకేంద్రాల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేశాం. దీంతో దివ్యాంగుల సంక్షేమంపై దృష్టి సారించడానికి అవకాశం ఏర్పడింది. దీంతో దివ్యాంగుల సంక్షేమానికి అవసరమైన ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్స్, వినికిడి యంత్రాలు మొదలగు ఉపకరణాలను ఎప్పటికప్పుడు పం పిణీ చేస్తున్నాం. దీనికితోడు వీరి ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ఫిజియో థెరపిస్టులు, ఆట వస్తువులు, వైద్యపరికరాలు, స్పీచ్‌థెరఫీ వంటి సదుపాయాలను కల్పిస్తున్నాం.

ఒంటికాలిపై నిల్చుని నిరసన

13వ రోజూ కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు ఒంటికాలిపై నిలబడి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు సుంకర రవి, సాయి మాట్లాడుతూ ప్రభుత్వంతో రాష్ట్ర నాయకత్వం నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు మున్సిపల్ సమ్మెను తక్కువగా చూడడం సరికాదని చెప్పారు. వైసిపి పాలనలో ధరలు పెరిగాయి కాని జీతాలు ఏ మాత్రం పెంచలేదని విమర్శించారు. సోమవారం కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు ఉదయం 8 గంటలకు కలెక్టరేట్ చేరుకోవాలని పిలుపుచ్చిరు. కార్యక్రమంలో శ్రీధర్‌బాబు, తిరుపాల్, శ్రీరామ్, శివ, రమేష్, నాగరాజు, ఆదాం, దస్తగిరిమ్మ, ధరణి, కొండమ్మ, లక్ష్మి, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** జమ్మలమడుగు మున్సిపాలిటీ కార్మికులు చేస్తున్న ధర్నాకు ఆదివారం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26000 వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు కూడా ఆదేశించి కాబట్టి మున్సిపల్ కార్మికులు చేస్తున్న డిమాండ్ న్యాయమైనది అన్నారు. వారి సమస్యలను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మీకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ బాధ్యులు వినయ్ కుమార్ , మున్సిపల్ కార్మికులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. **బద్వేలు:** మున్సిపల్ ఉద్యోగ- కార్మికులకు ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 13వ రోజులో భాగంగా ఆదివారం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఎన్‌జిఓ కాలనీ వద్దనున్న వైఎస్ఆర్ సర్కిల్ వరకు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని ,యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, కోశాధికారి కాలువ శివకుమార్, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య,తేళ్ల కిరణ్, ఇండ్ల చంద్రశేఖర్, పాతర పెంచల వరప్రసాద్ పాల్గొన్నారు సిద్ధవటం రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం ఎదుట ఒంటి కాలిపై నిల్చుని కార్మికుల గోడును మీరన్న వినండి అంటూ రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. **ఎర్రగుంట్ల :** మున్సిపల్ కార్మికులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక నాలుగు రోడ్ల కోడలిలోని బస్టాండ్ ఆవరణంలో ఆదివారం నగర పంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ధర్నా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

భారీ స్కోరు దిశగా ఆంధ్రా జట్టు

కడప : కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఆదివారం సి.కె. నాయుడు ట్రోఫీలో భాగంగా ఆంధ్ర-గోవా జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు మొదటి రోజు ఆట ముగిసిన సమయానికి 90 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. ఆ జట్టులోని కె. రేవంత్ రెడ్డి బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. 287 బంతులను ఎదుర్కొని 21 బౌండరీల సహాయంతో 164 (నాట్ అవుట్) పరుగులు చేసి క్రీస్‌లో ఉన్నాడు. ఎం. వంశీకృష్ణ 141 బంతులను ఎదుర్కొని 10 బౌండరీలు, 8 సిక్సుల సహాయంతో 139 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్మెన్ ఎం. హేమంత్ రెడ్డి 92 పరుగులు(నాటౌట్) చేశాడు. గోవా చెట్టులోని పి మనీష్ కకోడే 2 వికెట్లు తీసుకున్నాడు.

'బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి-కడప అర్బన్

చంద్రబాబు ష్యూరిటీ రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 15వ డివిజన్, ఎస్టేట్, నిరంజన్ నగర్ లో కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాధవి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన కలిసి ఆదివారం బాబు షూరిటీ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం బాగుపడాలంటే, చంద్రబాబుకు పట్టం కట్టాలని అన్నారు. అనంతరం టిడిపిలోకి చేరుతున్న 50 కుటుంబాలకు చెందిన యువత, మహిళలకు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండ రెడ్డి, అమీర్, కాశీం, బిడ్డ శ్రీధర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చెన్నూరు :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు, మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ఆదివారం శ్రీరామ్ నగర్, లక్ష్మీ నగర్ల సరస్వతి నగర్ లలో నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించారు. మొబైల్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేశారు. కార్యక్రమంలో 71వ బూత్ ఇన్‌ఛార్జి జడ లక్ష్మీనారాయణ, 76వ బూత్ ఇన్‌ఛార్జి అధికారి విశ్వం, కడప మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, ఐటిడిపి ఎంకే కాంత్ ,టిడిపి పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : యుఇఇయు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి, స్ట్రగుల్డ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలైన కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, చనిపోయిన కార్మికుల కుటుంబంలో కారుణ్య నియామకాలు కల్పించాలని పేర్కొన్నారు. మీటర్ రీడర్లకు, పీస్ రేట్ వర్కర్లకు పని భద్రత కల్పించాలని, కార్మికులందరికీ ఒకే రకమైన వేతనం చెల్లించాలని, వేతన సవరణ 2022, ఏప్రిల్ నుంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రెండు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయాలని తెలిపారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే 15 రోజుల తర్వాత ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. దీనికి సంబంధించి ఉత్తరాలను సిఎం, సిఎండి కి పంపుతున్నట్టు తెలిపారు. సమావేశంలో డిస్కం అధ్యక్షులు ఎన్. శివశంకర్, జిల్లా నాయకులు కె.వి సురేంద్రబాబు, ఎం. బి. శివ ప్రసాద్ రెడ్డి, నందీశ్వర్ రెడ్డి, కేశవ, నూర్‌బాషా పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలకు అనూహ్య స్పందన

కడప : కడప నగరంలోని నబికోటలో ఆదివారం గుల్‌ఖాన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు . శిబిరంలో సుమారు 220 మందికి ఆప్తమాలజిస్ట్ డాక్టర్ మనోజ్ కుమార్ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులు , కంటి చుక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా s ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ మాట్లాడుతూ నబీకోట్, రవీంద్ర నగర్ , మురా దియా నగర్ ,కాగితాల పెంట ,మరాఠి వీధి ,అంబా భవాని నగర్ ఇతర ప్రాంతాల నుంచి పేదలు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా కంటి పరీక్ష లుపొంద గలిగారన్నారు. పుష్పగిరి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కంటి ఆసుపత్రి వారు ముందుకు రావడం సంతోషదాయకం అన్నారు .



స్థలపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

సమాజంలో అందరూ బాగుండాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అందరూ బాగుండాలని, అప్పుడే అది సమసమాజం అనిపించుకుంటుందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. ప్రొద్దుటూరులోని ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోషియేషన్ కార్యాలయానికి 10 సెంట్ల స్థలపత్రాన్ని ఆదివారం అందజేశారు. కార్యాలయానికి స్థలం లేదని సహకరించాలని గతంలో సంఘ సభ్యులు ఎమ్మెల్యేయను కోరారు. వెంటనే స్పందించిన రాచమల్లు కామనూరు రోడ్డులోని అంజనేయస్వామి దేవాలయం ఎదురుగా 10సెంట్ల స్థలాన్ని రూ.40లక్షలకు కొని ఆ పత్రాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారుంటారని, వారి సంక్షేమం తన బాధ్యతగా తీసుకున్నానన్నారు. ఫోటోగ్రాపర్లు వీడియోగ్రాఫర్లు ఈ కార్యాలయం ద్వారా ప్రయోజనం పొందాలన్నదే తన ఆలోచన అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'నీ స్థాయి ఏదో తెలుసుకొని మాట్లాడు'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అంకుల్ గారి విజయకుమార్‌రెడ్డి వైఎస్ కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదని, నీ స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడాలని వైసిపి విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాటాడుతూ మున్సి పాలిటీలో కానీ, మీ నాయ కులు కానీ ఒక వార్డ్ కూడా గెలవని మీరా మాట్లాడేది. వైసిపి కార్యకర్తలకు కూడా నీ స్థాయి సరిపోదు విజయ్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఈ సారి ఊరికే ఉండే పరిస్థితి ఉండదన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు.



మాట్లాడుతున్న జశ్వంత్‌రెడ్డి

భారతీయతను సాధించే విద్య అవసరం

కేంద్ర కారాగార సూపరింటెండెంట్ నిత్యహిత ప్రకాష్

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులకు భారతీయతను సాధించే విద్య అవసరమని కేంద్రకారాగర సూపరింటెండెంట్ నిత్యహిత ప్రకాష్ అన్నారు. శనివారం చిన్న చౌక్ లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబం బాగుంటే జీవితాలు బాగుం టాయని పేర్కొన్నారు. కుటుంబమే మొదటి సంస్థని తెలిపారు. పుస్తకాల చదు వులతో పాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వ్యక్తి గతంగా ప్రతి ఒక్కరిని గౌరవించాలని చెప్పారు. మంచి సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఎన్ వి టి సోలార్ సొల్యూషన్స్ ఎమ్‌డి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ ఎంత అవసరమని, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. ప్రముఖ న్యాయవాది సుధాకర్ బాబుజీమాట్లాడుతూ వ్యాపార మయమైపోయిన ప్రస్తుత విద్య వ్యవస్థలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిస్వార్థ సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని తెలిపారు సభ అనంతరం అతిథులను సన్మానిం చారు. కార్యక్రమంలో సుధీర్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి సంధ్యారెడ్డి, ప్రిన్సిపల్ హరికష్ణ, బీఈడీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, మేనేజర్ ఓబుల్ రెడ్డి, జయచంద్ర, లక్ష్మయ్య, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నిత్యహిత ప్రకాష్‌ను సన్మానిస్తున్న డైరెక్టర్ వివేకానందరెడ్డి

క్రైం కార్నర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని ముద్దనూరు రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం కారు, బైకు ఢీకొన్న ఘటనలో మౌలాలి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మౌలాలి తన ద్విచక్ర వాహనంలో రోడ్డు దాటుతుండగా ముద్దనూరు వైపు నుండి అతివేగంగా ఇన్నోవా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మౌలాలి తలకు తీవ్ర గాయాలుకాగా.. 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ తరలించారు.

- పట్టణ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం లారీ ఢీకొన్న ఘటనలో యాచకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప రోడ్డులోని బస్టాండ్ ఎదురుగా యాచకుడు తన యాచక వృత్తి చేసుకుంటూ వెళుతుండగా లారీడ్రైవర్ గమనించక అతనిపైకి దూసుకెళ్లింది. తలకు, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ తరలించారు. యాచకుని పేరు, వివరాలు తెలియాల్సి ఉంది.



గాయపడిన మౌలాలి

'వైద్యుడి నిర్లక్ష్యంతోనే నా తల్లి మృతి'

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తన తల్లి ఓబులమ్మ (85) మృతి చెందిందని నారాయణ స్కూల్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆరోపించారు. ఆ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుజామున ఓబులమ్మ బ్రాత్ రూంలో పడడంతో కుటుంబ సభ్యులు వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోగి వచ్చిన వెంటనే నెట్ డ్యూటీలో ఉన్న వైద్యుడు సకాలంలో రాకపోవడంతో సరైన చికిత్స అందలేదని ఆరోపించారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ లేకపోవడంతో ఇంటి వద్ద నుంచి తామే ఆక్సిజన్ తీసుకొచ్చినట్లు చెప్పారు. అధిక డోస్ ఇంజక్షన్లు వేయడం వల్లనే తన తల్లి చనిపోయిందని నారాయణరెడ్డి వైద్యుడిపై ఆరోపించారు. వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని తాను వేంపల్లె పోలీసులను ఆశ్రయించినట్లు చెప్పారు. పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు వచ్చి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారిస్తామని పోలీసులు తెలిపారు.



వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఓబులమ్మ కుటుంబ సభ్యులు

ప్రమాదాలకు నిలయం.. ఆ..రహదారి



ప్రమాదాలు జరిగే ప్రదేశం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలోని జమ్మలమడుగు-ముద్దనూరు రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. ముద్దనూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో పలు ప్రమాదాలు ఈ దారిలోనే రెండు సినిమా థియేటర్లు, ఆర్‌డిఒ కార్యాలయం, పతంగి రామన్నరావు ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల, నీళ్ల ట్యాంక్, సాయిబాబా దేవాలయం వద్ద పాద చారులు, వాహనాలు రోడ్డును దాటేందుకు రోడ్డు విభజన చేశారు. అయితే వేగాన్ని అదుపు చేసేందుకు ఎలాంటి సూచిక బోర్డులు గాని, స్పీడ్ బ్రేకర్లు గాని ఏర్పాటు చేయలేదు. ఈ పరిస్థితుల్లో వాహనాలు వేగంగా వస్తూ ప్రమాదాలకు గురవుతున్నాయి. అదే సమయంలో ఒకవైపు నుంచి మరోవైపునకు రోడ్డు దాటుకునే వాహనాలు, ప్రజలు అవతలి నుంచి వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు న్నాయి. మరికొందరికి కాళ్లుచేతులు విరిగిన రోజులు కూడా ఉన్నాయి. ఇప్ప టికైనా అధికారులు చొరవ తీసుకొని ఆర్‌డిఒ కార్యాలయం ఎదు రుగా, నీళ్ల ట్యాంకు వద్ద, సాయిబాబా దేవాలయం వద్ద, కళాశాల, పాఠ శాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయాలి

రోడ్డు దాటే క్రమంలో పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవు తున్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేం దుకు ఎలాంటి సూచిక బోర్డులులేవు. వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్స్ లేవు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.



- టి.వెంకట ప్రసాద్, స్థానికుడు

ఉచిత పథకాలు సమాజానికి ప్రమాదకరం

ప్రజాసేవ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉండేల మునిసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఉచిత పథకాల వల్ల సమాజానికి చాలా ప్రమాదకరమని, ప్రజలు అందరూ ఒకసారి ఆలోచించి రాజకీయ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజాసేవ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉండేల మునిసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పట్టణంలోని పిఆర్ హైస్కూల్‌లో సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రజాసేవ పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని, కుల మతాలకతీతంగా ప్రజలంతాపాల్గొని పార్టీ నిర్మాణాన్ని జయప్రదం చేయా లని కోరారు. ప్రజలు చెల్లించే పన్నులు రూ.లక్షల కోట్ల సమాజ, రాష్ట్రాభి వృద్ధికి ఖర్చు పెట్టకుండా రాజకీయ నాయకులు వారి పదవులు, విలాస వంతమైన జీవితాలకు ఖర్చు పెడుతూ.. రోజురోజుకూ మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితికి తీసుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మేలుకొనకపోతే వెనుజులా, శ్రీలంక దేశాల మాదిరిగా అవుతామన్నారు. హత్యలు, దోపిడీలకు దారి తీసేలా రాజకీయ నాయకులు ఉచిత పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన వెనుజులా దేశం ఉచిత పథకాల వల్ల పంటలు పండించే వారు లేక, పరిశ్రమలు మూతపడి ప్రజలకు తిండి లేకుండాపోయిందన్నారు. ప్రజలు ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ దోపిడీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి తన రాజకీయ లబ్ధి కోసం పోటీపడి మరి ఉచిత పథకాలు ప్రవేశపెట్టి లక్షల కోట్లు రూపాయలు అప్పులు చేస్తున్నారని, ప్రతిపక్ష నేత చంద్రబాబు కాలంలో కూడా ఉచిత పథకాలు ప్రజలకు అందించి పన్నుల రూపంలో పుట్టిన పిల్లవాడు నుండి మనిషి తుది శ్వాస వదిలేవరకు ఏదో ఒక రూపంలో ప్రతి ఒక్కరూ పన్నులు లక్షల కోట్లు చెల్లించడం జరుగు తుందన్నారు. మన రాష్ట్రంలో బీసీ మేధావులు లేనట్లు.. తెలంగాణ రాష్ట్రం నుండి నాయకుడు కృష్ణయ్య తెచ్చి రాజ్యసభకు పంపించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు తీసుకుని కేసుల కోసం హైకోర్టు, సుప్రీంకోర్టుల న్యాయవాదులకు ప్రజాధనం కోట్ల రూపాయలు చెల్లిస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రజలు, విద్యావంతులు, ఉద్యోగులు, మహిళలు రాష్ట్ర భవిష్యత్తును కాంక్షించి ఉచిత పథకాలను వ్యతిరేకించాలని ఆయన కోరారు.



చెరువు ముసుగులో అవినీతికి ప్రణాళికలు సిద్ధం

ప్రజాశక్తి - వేంపల్లె

గిడ్డింగివారిపల్లె చెరువు నిర్మాణ ముసుగులో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వేంపల్లె జడ్పిటిసి రవికుమార్‌రెడ్డి ఒకోక్కరు రూ.50 కోట్లు అవినీతి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం వైసిపికి చెందిన గండి దేవస్థానం మాజీ చైర్మన్ ఎస్‌వి రమణ, రెడ్డి కిషోర్, గౌస్‌బాషా, ఆది, చెంద్రాయుడు, ఖాసీం, పఠాన్ ఖాదర్ వలి, ఖాసీం, బాషాతోపాటు మరో 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం రోడ్డు విస్తరణ పనులను టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకతతో తండోపతండాలుగా టిడిపిలోకి వస్తున్నారన్నారు. అభివృద్ధి ముసుగులో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆధారాలతో అవినీతిని బయటికి తీస్తామని తెలిపారు. గిడ్డింగివారిపల్లె చెరువుకు నీరు నింపాలని డిమాండ్ చేశారు. వేంపల్లెలో రోడ్ల విస్తరణ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ను భరించే శక్తి తమకు లేదని, చంద్రబాబు నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకొని ఆ పార్టీలోకి వలసలు వస్తున్నారన్నారు. పులివెందుల, వేంపల్లె మండలంలోని తాళ్ళపల్లెలో కూడా మరికొందరు టిడిపిలోకి వస్తున్నట్లు బిటెక్ రవి చెప్పారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినా, చేరకపోయినా టిడిపికి లాభంగాని, నష్టం గాని ఉండదన్నారు. ఎయిర్ పోర్టులో అనుకోకుండా బ్రదర్ అనిల్‌తో కలిస్తే సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపిపై బురదజల్లే మాటలు అనడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, డివి సుబ్బారెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, గోగుల మల్లికార్జున, బాలకృష్ణారెడ్డి, వేమ నారాయణ, డక్కా రమేష్, పోతిరెడ్డి శివ, ఆది నారాయణ, రమణ, పీరా సాహెబ్, పూల అల్లాబకష్, ఈశ్వరయ్య, వెంకటయ్య, వీరబద్ర, నాయకులు పాల్గొన్నారు.



టిడిపి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

ఎస్‌పి గారూ.. న్యాయం చేయండి..

-15 ఏళ్లుగా న్యాయం కోసం పోరాటం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

తమకు న్యాయం చేయాలని పేద కుటుంబానికి చెందిన నూర్జహాన్, సయ్యద్ ముస్తఫా అనే తల్లికొడుకు ఎస్‌పిని కోరారు. తాము 15ఏళ్లుగా కోరులు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే తమను ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లా డుతూ ఎస్‌పి అయినా తమ మీద దయ ఉంచి న్యాయం చేయాలని వేడుకున్నారు. ప్రస్తుతం తాము ఊరూరా తిరుగుతూ భిక్షా టనతో జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపిన మేరకు వివరాలిలా.. ముస్తఫా టివి మెకానిక్ అవివాహితుడు. 2008లో బద్వేల్ శివనగర్‌లో నివాసముండేవారు. నర్సమ్మకు చెందిన ఇంట్లో రూ.500కు అద్దెకుండేవారు. అద్దె విషయంలో ఘర్షణ చోటుచేసుకోవడంతో నూర్జహాన్‌పై దాడి చేసి ఇంటిలోని సామాన్లు బయటేశారు. బద్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకపోవడంతో లాయర్‌ను కలిస్తే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్కడి నుండి పోలీసుల వేధింపులు మొదల య్యాయని బాధితులు తెలిపారు. కేసు విత్‌డ్రా చేసుకోవాలని ఒత్తిడి చేశార న్నారు. ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడని ముస్తఫాపై కేసు నమోదు చేసి విపరీతంగా పోలీసులు కొట్టడంతో చెయ్యి విరిందని ఆరోపించారు. బద్వేల్‌లో ఆందోళనకు గురైన ముస్తఫా తన కేసును కడప కోర్టుకి బదిలీ చేయాలని కోరడంతో కడప కోర్టు విచారణ సమయంలో పోలీసుల వత్తిడితో తను ఆ విధంగా చెప్పానని తెలిపినట్లు ముస్తఫా అన్నారు. తొమ్మిది మంది పోలీసులపై నష్ట పరిహారం కోరుతూ హైకోర్టులో కేసు వేశానన్నారు. ఈ కేసును విత్‌డ్రా చేసుకోవాలని బద్వేల్ పోలీసులు వత్తిడి చేస్తున్నారన్నారు. ఇదిలా ఉండగా సి.కె.దిన్నె పోలీసులు 2022లో ఫోక్సో చట్టం కింద తనపై కేసు నమోదు చేశారని, ఈనెల 8న సోమవారం విచారణకు హాజరు కావలని కోరారన్నారు. విచారణకు హాజరుకాని పక్షంలో రౌడీషీట్ తెరుస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. తన తండ్రి గుండె జబ్బు మనిషని ఈ క్రమంలో వారి పెద్దలు తన తండ్రిని ఊరికి తీసుకెళ్లారన్నారు. ఈ నేపథ్యంలో తన తల్లి తాను ఊరూరా తిరుగుతూ భిక్షాటనతో బతుకుతున్నామన్నారు. ఎస్‌పి స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.



తమ బాధను వ్యక్తం చేస్తున్న సయ్యద్ ముస్తఫా, నూర్జహాన్

'ఆవోపా' నూతన కార్యవర్గం ఎన్నిక



జ్యోతి వెలిగిస్తున్న ఆవోపా అధ్యక్షులు వెంకట సునీల్‌కుమార్

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండల శాఖ ఆవోపా అధ్యక్షుడుగా బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ప్రమాణస్వీకారం అట్టహాసంగా ఆదివారం రాత్రి శ్రీవాసవి కళ్యాణమండపంలో నిర్వహించారు. 2024-26కు సంబంధించిన ఆర్యవైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహెూత్సవం నిర్వహించారు. ముందుగా అమరజీవీ పొట్టి శ్రీరాములు, కన్యకాపరమేశ్వరి చిత్ర పటాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడుగా బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా దొంతు లక్ష్మీశెట్టి, రాయవరం ద్వారకానాథ్, కార్యదర్శిగా నిచ్చెనమెట్ల కృష్ణకిషోర్, కోశాధికారిగా దొంతు సతీష్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వెంకట సునీల్‌కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఆవోపాను ఏర్పాటు చేశామన్నారు. ఆర్యవైశ్య సంఘం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆవోపా అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో మండల శాఖకు ఇచ్చిన సహకారం నూతన కార్యవర్గానికి కూడా సహకారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఆవోపా అధ్యక్షుడు పుల్లగూర గోవర్ధన్, ఆవోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతం రమేష్‌బాబు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయ వరం సురేంద్రనాథ్, గండి దేవస్థానం మాజీ చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్, గండి వాసవి కళ్యాణ మండలం అధ్యక్షుడు రాయవరం శివరాం, మాజీ అధ్య క్షుడు రాజారావు, హెూమియో వైద్యుడు శేషఫణి రావు, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్‌ఎఫ్ బాషా, పలువురు ఆవోపా నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్‌లో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి కల్పన వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పులివెందులలోని ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్‌లో నిరుద్యోగ యువత (మహిళలు)కు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నారని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ ధనుంజయుడు, ఎపిఎం ఇబ్రహీం ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పులివెందులలోని ఆదిత్య బిర్లా ఫ్యాషన్స్‌లో ట్రైనీ స్వింగ్ మిషన్ ఆపరేటర్ మహిళలకు మాత్రమే ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. 5వ తరగతి ఆపై చదువుకున్న వారు అర్హులన్నారు. 18నుండి 32 సంవత్సరాల వయసు కలిగి ఉండాలన్నారు.

ఈనెల 9న ముద్దనూరు మహిళా మండలి సమాఖ్యలో ఉదయం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జాబ్స్ కో-ఆర్డినేటర్ వెంకటసుబ్బమ్మ చెప్పారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు ఒరిజినల్, జిరాక్స్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తీసుకురావాలన్నారు. మండలంలోని ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దనుంజయుడు, ఇబ్రహీం కోరారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రవీణ్‌కుమార్ రెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలకు మేలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చంద్రబాబుతోనే పేదలకు మేలు జరుగుతుందని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో మున్సిపల్ పార్క్ పరిసర ప్రాంతాలలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ వైసిపి మరోసారి అధికారంలోకి వస్తే జరిగే నష్టాలను ఇంటింటికి వెళ్లి వివరించి కరపత్రాలను అందజేశారు. టిడిపి మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, బండారు గురప్ప, 37వార్డు పొట్టిపాటి గంగాధర్, 9వార్డ్ కరీముల్లా, 8 వార్డ్ సురసుర శ్రీనివాసులు, రాష్ట్ర దేవాంగ కమిటీ సభ్యులు మధుబాబు, సూరి, 8 వార్డ్ మధు, పుల్లయ్య, పెన్నానగర్ మజీద్, అమృత్ నగర్ ప్రసాద్, 13 వార్డ్ నాయబ్, పర్లపాడు చంద్ర, చౌటపల్లి శివ, నర్సింహులు, 40 వార్డ్ పటాన్ కాలేజ్ బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తున్న భూపేష్‌రెడ్డి

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మాలెపాడు గ్రామంలో ఆదివారం బాబు ష్యూరటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ నాయకులు భూపేష్‌రెడ్డికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మాలపాడుకు చెందిన మేకల ఈశ్వర్ రెడ్డి, గుల్లదుర్తి రవీంద్రారెడ్డి, సుబ్బయ్యతోపాటు 10 కుటుంబాలు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి. కార్యక్రమంలో మండలం ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు, మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కుప్పన్నగారి మోహన్‌రెడ్డి, శివారెడ్డి, వెంకట్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వీరేంద్రరెడ్డి, బసిరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే 'సజ్జల' వ్యాఖ్యలు

పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ ఫోబియాతోపాటు వైసిపి నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే సజ్జల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హిమాలయం వలె ఉన్నతమైందన్నారు. గంగానదిలా పవిత్రం కావడంతోపాటు మర్రిచెట్టు వలె విస్తరించినట్లు చెప్పారు. కాంగ్రెసు పార్టీ అనే వట వృక్షానికి జగన్ ఒక చిన్న ఊడలాంటి వాడని పేర్కొన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఎంపీ అయినట్లు చెప్పారు. 75 ఏళ్లల్లో 55 సంవత్సరాలు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ పరిపాలించిందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అటు దేశం, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



గురూజీని సన్మానిస్తున్న తొగటవీర క్షత్రియ నాయకులు

ఉన్నతాశయంతో విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఉన్నత ఆశయంతో విద్యార్థులు విద్యను అభ్యసించాలని శ్రీశ్రీ దివ్యజ్ఞాన నందగిరి స్వామీజీ సూచించారు. స్థానిక చౌడేశ్వరి కల్యాణ మండపంలో ఆదివారం పెద్ద అహెూబిల క్షేత్ర తొగట వీర క్షత్రియ అన్నదాన కమిటీ వారి ఆధ్వర్యంలో రాయలసీమ పరిధిలోని తొగటవీర క్షత్రియ విద్యార్థులలో వృత్తి విద్యా కోర్సులలో 85శాతం పైగా మార్కులు సాధించిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15,000 నగు, ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం 100 మందికి అందజేశారు. విశిష్టఅతిథిగా తొగట వీర క్షత్రియకుల గురువు శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానానందగిరి స్వామీజీ మాట్లాడుతూ వినయం, సంస్కారం, సేవా దృక్ప థంతో ఉత్తమమైన జీవితాన్ని సాధించుకోవాలని సూచించారు. అహెూబిల క్షేత్ర అన్నదాన కమిటీ అధ్యక్షులు పల్లా శేషయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులుగా ఉన్న మీరే భవిష్యత్తులో జాతి నిర్మాతలు కావాలని కోరారు. వేపరాల సీతారామ కల్యాణ మండపం అధ్యక్షులు జీవి సుబ్బయ్య, అహెూబిల కమిటీ ప్రధాన కార్యదర్శి చౌడం వెంకటరమణ, కార్యదర్శి పల్లా శంకర్ నారాయణ, ట్రెజరర్ పల్లా నాగమయ్య, మోరగుడి సర్పంచ్ చౌడం జోళ్ళు కొండయ్య, వేపరాల సర్పంచ్ పల్లా శ్రీదేవి, వేపరాల ఎంపిటిసి1 ఆలిశెట్టి కుమార్, వేపరాల ఎంపిటిసి 2 నారే రాము, రాష్ట్ర బిసి సంఘం ప్రధాన కార్యదర్శి బడిగింజల చంద్రమౌళి, జమ్మలమడుగు చౌడేశ్వరి గుడి కమిటీ అధ్యక్షులు గంజికుంట తిరుమలదాసు, దొమ్మర నంద్యాల గుడి కమిటీ అధ్యక్షులు చౌడం నారాయణ, రాయలసీమ పరిధిలోని తొగటవీర క్షత్రియ కుల పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతరిక్షంలో మరో గొప్ప విజయం

ప్రొద్దుటూరు : ఆదిత్య ఎల్-1 ఉపగ్రహం తన గమ్యాన్ని చేరడం ప్రపంచ అంతరిక్ష రంగంలో మన దేశానికి గొప్పవిజయమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆదివారం ఒక విడుదలలో పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో ప్రయోగించిన ఈ ఉపగ్రహం సుమారు 15లక్షల కి.మీ.లు ప్రయాణించి గమ్యానికి చేరుకుందన్నారు. ఈ ఉపగ్రహం ద్వారా సూర్యుని రహస్యాలను ఛేదించే గొప్ప అవకాశం మన దేశానికి దక్కిందన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విశ్వశాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో భారతదేశం అంతరిక్ష రంగంలో మరెన్నో సరికొత్త విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అనాథలకు ఆకలి తీర్చడం మహాభాగ్యం

కడప : సోదరుడు పుచ్చకాయల సతీష్ కుమార్ (రిమ్)కుమార్తె రెడ్డి నాగ నమస్వి సహకారంతో శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ చౌడమ్మ వృద్ధాశ్రమం లోని అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం మహాభాగ్యమన్నారు. తన సోదర సమానుడు పుచ్చకాయ సతీష్ కుమార్ కుమార్తె రెడ్డి నాగ నమసీ కి భగవంతుని ఆశీస్సులతో పాటు అందరి చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు మరియు డి సుబ్బరాయుడు, విష్ణు, వృద్ధాశ్రమ నిర్వాహకులు సమీర్, పాల్గొన్నారు.